# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో , స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ సంపుటి : 2 సంచిక : 182 బుధవారం 7 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5




## బంగ్లాదేశ్ పరిస్థితులపై విదేశాంగ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** :పొరుగనున్న బంగ్లాదేశ్‌లో పరిస్థితులు వేగంగా మారుతున్నాయని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జై శంకర్ వెల్లడించారు. ఆ దేశంలో పరిస్థితులు సాధ్యమైనంత త్వరగా సాధారణ స్థితికి చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఢాకాలోని భారత రాయబార కార్యాలయం ద్వారా ఆ దేశంలోని పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనిస్తున్నామని చెప్పారు. బంగ్లాదేశ్‌లో మిగతా 2లో...

## తెలంగాణ జనం కోసం

# తపించిన గద్దర్

▸▸ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ నివాళి



హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు** : ప్రజాగాయకుడు గద్దర్ వర్ధంతి సందర్భంగా గద్దర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులు లర్పించారు. ఆయన చేసిన సేవలను సీఎం స్మరించుకున్నారు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని కొనియాడారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజినీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికి మిగతా 2లో



## మెడిసిన్ సీట్ల విషయంలో

## లోకల్ సమస్య

హైదరాబాద్,తెలంగాణముచ్చట్లు :మెడిసిన్ సీట్ల విషయంలో తెలంగాణ విద్యార్థులకు అన్యాయం చేస్తారా అని కాంగ్రెస్ సర్కార్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. స్థానికత విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు అనుమానాస్పదంగా కనిపిస్తున్నదని విమర్శించారు. జీవో 33 ప్రకారం నిర్దేశించిన స్థానికతలోని అంశాలు ప్రభుత్వం వేలితో మిగతా 2లో...




## రుణమాఫీ అందని వారు

# ఫిర్యాదు చేయొచ్చు

- ఆగస్ట్ 15 కల్లా రెండు లక్షల రుణం మాఫీ
- బిఆర్ఎస్ రాజకీయ విమర్శలను పట్టించుకోం
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** గతంలో రుణమాఫీ సరిగా జరగలేదన్న భావన రైతుల్లో ఉందని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఓఆర్ఆర్‌ను రూ.7 వేల కోట్లకు అమ్మి రుణమాఫీ చేయాలని గత ప్రభుత్వం ఆలోచించిందని విమర్శించారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలకులు సరైన పద్ధతిలో రుణమాఫీ చేయకపోయినప్పటికీ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మాత్రం విమర్శిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ద్వారా రాజకీయ లబ్ధి పొందలేరని వ్యాఖ్యానించారు. వరంగల్ డిక్లరేషన్‌లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తోంది. ఎన్ని కష్టాలున్నా ఈ అంశంలో ముందుకెళ్తున్నాం. ప్రతిపక్ష నేతలు అనవసర ఆరోపణలు మిగతా 2లో...




## ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో

## కీలక పరిణామం

ఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** దేశ వ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన ఢిల్లీ లిక్కర్ పాలసీ సీబీఐ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. రౌస్ అవెన్యూ కోర్టులో డిఫాల్ట్ బెయిల్ మిగతా 2లో



## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి

### - మంత్రిపొన్నం ప్రభాకర్ స్పష్టీకరణ

సిద్దిపేట, **తెలంగాణ ముచ్చట్లు** : ప్రభుత్వ భూముల కబ్జాలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కి మంత్రి పొన్నంప్రభాకర్. సూచించారు. ప్రజలు కూడా భూముల రోణలో భగస్వాములు కావాలన్నారు. ఎన్నికల వరకు రాజకీయాలు ఉండాలని తర్వాత అభివృద్ధే లక్ష్యంగా ఉండాలని సూచించారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కొత్త చెరువును మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన రాజకీయలకు అతీతంగా ప్రజా పాలన సాగుతుందన్నారు. ప్రభుత్వానికి సూచనలు ఇస్తే తాము స్వీకరిస్తామని చెప్పారు. స్వచ్ఛదనం పచ్చదనం నిత్య జీవితంలో బాగం కావాలని సూచించారు పొన్నం. మిగతా 2లో...

## హసీనా బ్రిటన్ పయనంపై

# సందిగ్ధత

### - మరో రెండ్రోజులు భారత్‌లోనే



ఢిల్లీ,**తెలంగాణముచ్చట్లు** : రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలతో ప్రధాని పదవికి రాజీనామాచేసి రక్షణ నిమిత్తం భారత్‌కి వచ్చిన బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు సంబంధించిన పలు అంశాలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. సోమవారం సాయంత్రమే ఆమె భారత్‌కు రాగా.. మరి కొంత కాలం ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హసీనాకు భారత ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లుజాతీయ మీడియా కథనాలు వెలువడుతున్నాయి. అయితే షేక్ హసీనా రాజకీయ శరణార్థిగా యూకేలో ఆశ్రయం కోరినట్లు తెలుస్తోంది.ఆమెకు బ్రిటన్ నుంచి ఇంకా అనుమతి లభించలేదని తెలుస్తోంది.దీంతో యునైటెడ్ కింగ్‌డమ్ అనుమతులువచ్చే వరకుఆమె భారత్‌లోనే ఉండను న్నారు.

**యూఎన్‌తో విచారించాలి..**

బంగ్లాదేశ్ తాజా పరిణామాలపై బ్రిటన్ ప్రభుత్వం మంగళ 2 లో



## జగన్‌కు ఆ అర్హత లేదు

### మంత్రి నిమ్మల షాకింగ్ కామెంట్స్

అమరావతి,**తెలంగాణ ముచ్చట్లు** : ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే వీలు ఉంటుందని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సమస్యలను తెలియజేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మిగతా 2లో...

# సుప్రీంకోర్టు తీర్పును

## తప్పు పట్టిన చింతా మోహన్




న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునుమాజీ కేంద్ర మంత్రి చింతా మోహన్ తప్పు పట్టారు. ఎస్సీ వర్గీ కరణపై సుప్రీంకోర్టు తీర్పు రాజ్యంగ విరుద్ధమని, దేశ సమగ్రతకు విరుద్ధంగా సుప్రీంకోర్టు తీర్పు ఉందని మాజీ కేంద్ర మంత్రి, చింతా మోహన్ విమర్శించారు. ఈసందర్భంగా మంగళవారం 2 లో

## రుణమాఫీ అమలులో తకరారు



హైదరాబాద్,**తెలంగాణ ముచ్చట్లు** : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయట్లేదని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర పదాధికారులు, జిల్లా ▸▸ |మిగతా 2వ పేజీలో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# షాద్ నగర్ "దళిత మహిళ సునీత పై దాడి"కి కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి గా బాధ్యత వహించాలి


**- డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామిరెడ్డిని సర్వీస్ నుండి తొలగించాలి - షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం పేరుతో దళిత మహిళపై దాడి అమనుషం - ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలి - బాధిత దళిత మహిళ కు ప్రభుత్వం వెంటనే 25 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి. -ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ మహారాజ్**



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు :** షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దళిత మహిళపై జరిగిన దాడిని ధర్మసమ్మ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు నత్తి సుధాకర్ తీవ్రంగా ఖండించారు. దళిత మహిళపై దాడికి పాల్పడిన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రామి రెడ్డిని సర్వీసు నుండి పూర్తిగా తొలగించాలని డిమాండ్ చేశారు. రామిరెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు. బాధిత మహిళకు 25 లక్షలు నష్టపరహారం చెల్లించాలని, ఈ ఘటనకు పూర్తి బాధ్యత కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వామే బాధ్యత వహించాలని అన్నారు. ఈ నాలుగు డిమాండ్లను వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. ఇవి అమలయ్యేంత వరకు ధర్మ సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా పార్టీ ఉద్యమం సుదీర్ఘ పోరాటం చేస్తుంది.

# జయశంకర్ ఆశయాల సాధన కోసం మనందరం కృషి చేయాలి

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనందరం కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని పురస్కరించుకుని మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ , అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ తో కలసి జయశంకర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను మననం చేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పోషించిన పాత్ర మరువలేనిదని చెప్పారు. జయశంకర్ 1969 తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని చెప్పారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని పేర్కొన్నారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చక్కటి ప్రావీణ్యం ఉందని చెప్పారు. స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని కొనియాడారు. రాష్ట్ర అభివృద్ధి కొరకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందించారని ఆ మహనీయుని ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, జిల్లా పరిపాలన అధికారి గన్యా మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయండి ప్రాణదాతలు కండి

**-డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్....**




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఆపదలో ఉన్నవారికి అడిగిన వెంటనే రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారిన దాతలు అందరికీ ధన్యవాదాలు అభినందనలు ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ డివైఎఫ్ఐ జిల్లా కమిటీ నుంచి అభినందనలు,ధన్యవాదాలు తెలియజేశారు. డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భగత్ సింగ్ బ్లడ్ డోర్స్ క్లబ్ ద్వారా ఈరోజుతో 3500 రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ 2017 మార్చి 23న భగత్సింగ్ వర్ధంతి సందర్భంగా ఈ భగత్ సింగ్ క్లబ్ను ఏర్పాటు చేసినట్లు, ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఎవరు ఆపదలో ఉండి రక్తం అవసరమైన ఈ క్లబ్ నుంచి రక్తం అందజేసినట్టు ఆయన సందర్భంగా తెలియజేశారు. భగత్ సింగ్,చేగువేరా వారసులుగా వారి ఆశయాలను నడపడం అంటే కచ్చితంగా సంఘానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయాలని డివైఎఫ్ఐ నిర్ణయించిందని, దాంట్లో భాగంగా బ్లడ్ అవసరమైన వాళ్లకు బ్లడ్ ఇవ్వాలని నిర్ణయించి 3500 మందికి ఇప్పటివరకు రక్తదానాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. అడిగిన వెంటనే అనేక మంది దాతలు ముందుకు వచ్చి రక్తదానం చేశారని వారందరికీ ఈ సందర్భంగా అభినందనలు ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా డివైఎఫ్ఐ కార్యక్రమానికి కొనసాగిస్తుందని అందరూ సహకరించాలని ఆయన కోరారు. ముఖ్యంగా అనేక బ్లడ్ బ్యాంకులు దీనికి సహకరించాయని వారికి కూడా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ కన్వీనర్,కో కన్వీనర్లు రావులపాటి నాగరాజు, కొంగర నవీన్ లు మాట్లాడుతూ జిల్లాలోనే కాకుండా రాష్ట్రంలో కూడా అడిగిన వెంటనే అవసరమైన బ్లడ్ తప్పక రక్తం అందజేశామని, రక్తంతో పాటుగా అనేక సందర్భాల్లో ప్లేట్లెట్స్ కూడా అందజేసినట్లు వారి సందర్భంగా తెలియజేశారు. దీనికి సహకరించిన డివైఎఫ్ఐ మరియు భగత్ సింగ్ కమిటీ సభ్యులు అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈరోజు 3499, 3500 వ రక్తదానాలు పైల్వాన్ ప్రసాద్, కోలేటి కిరణ్లు చేశారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతల్ రమేష్,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పోనుకుల సుధాకర్, పుల్లారావు, ప్రసాద్, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రజల ఆర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారులతో మండల స్థాయి ప్రజావాణి, బుధవారం పాఠశాల భోజనం, కలెక్టరేట్ లో సౌకర్యాల కల్పనపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 90 శాతం ప్రజా సమస్యలు గ్రామ, మండల స్థాయిల్లోనే పరిష్కారం అవుతాయని, మండల అధికారులు చర్యలు చేపట్టకపోవడం, స్పందించకపోవడంతో కలెక్టరేట్ కు వస్తాయన్నారు. పరిపాలనలో ప్రతి స్థాయిలో విధులు, బాధ్యతలు వుంటాయని, ఎవరి విధులు, బాధ్యతలు వారు సక్రమంగా నిర్వర్తించాలని అన్నారు. గత సోమవారం నుండి ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రజావాణి కార్యక్రమం చేపట్టి, ప్రజలకు ఇబ్బందులు, సమయం, డబ్బు వృధా కాకుండా, మండల తహసీల్దార్ కార్యాలయంలో అర్జీల స్వీకరణ చేస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో స్వీకరించిన ఆర్జీలు వేగంగా పరిష్కారం అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. గత సోమవారం ప్రజావాణి లో జిల్లా వ్యాప్తంగా 536 అర్జీలు స్వీకరించినట్లు, ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 363 అర్జీలు ఉన్నట్లు ఆయన అన్నారు. జిల్లా అధికారులు, తమ శాఖకు సంబంధించి వచ్చిన అర్జీలు, ఏ సమస్యలతో ఉన్నాయో మండలాల వారిగా పరిశీలించి, శుక్రవారం లోగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శుక్రవారం ఉదయం పరిష్కారం అయినవి, కానివి పరిశీలించి, పరిష్కారం, తిరస్కరణ క్వాలిటీగా జరిగింది తనిఖీ చేయాలన్నారు. పరిష్కారంపై పర్యవేక్షణ, సమీక్ష చేయాలని ఆయన తెలిపారు. ప్రతి బుధవారం పాఠశాల భోజనం కార్యక్రమం జిల్లాలో చేపట్టినట్లు, జిల్లా అధికారులు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించి, పిల్లలతో మధ్యాహ్న భోజనం చేయడం, పాఠశాలలో కనీస మౌళిక వసతులు, విద్యా ప్రమాణాల తనిఖీలు చేయడం జరుగుతున్నట్లు ఆయన అన్నారు. అధికారులు పాఠశాలలో స్టోర్ రూమ్ తనిఖీ చేయాలని, స్టాక్ రిజిష్టర్ ప్రకారం బియ్యం, సామాగ్రి తనిఖీ చేయాలని, నాణ్యతను పరిశీలించాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి గురించి తనిఖీలు చేయాలన్నారు. పాఠశాలల్లో బేధభావాలు లేకుండా చూడాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు బియ్యం, భోజనం నాణ్యతను పరిశీలించాలన్నారు. కలెక్టరేట్ గేటువద్ద బస్ స్టాప్ పనులు జరుగుతున్నట్లు, ప్రతి బస్ కలెక్టరేట్ వద్ద ఆగేలా చర్యలు తీసుకున్నట్లు ఆయన అన్నారు. త్రాగునీటికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. కలెక్టరేట్ లో మందులతో డిస్పెన్సరీ ని, ఉమెన్ బ్రీస్ట్ ఫీడింగ్ రూమ్ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. బ్యాంక్ అన్ని సదుపాయాలతో 15 రోజుల్లో ప్రారంభం చేయనున్నట్లు, క్యాంటీన్ వారం రోజుల్లో తెరవనున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు, సిబ్బందికి సౌకర్యాల కల్పన చేసి, తమ విధులు సమర్ధవంతంగా నిర్వర్తించేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఐదేండ్లలో అక్కున చేర్చుకున్నారు మీ రుణం మర్చిపోలేను

**-ఎంపీటీసీ వేముల భారతి**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** అశ్వరావుపేట మండలం, పట్టణ ఎంపీటీసీగా ఈనెల 5వ తారీకు తో ఐదు సంవత్సరాలు పదవీ కాలాన్ని ప్రజలు ఇచ్చిన మన్ననలతో పూర్తి చేసుకున్నానని వేముల భారతి సంతోషాన్ని వ్యక్తం చేశారు, ఓ గృహిణిగా ఇంటికి పరిమితమైన నన్ను ప్రజలు గుర్తించి ప్రజాసేవకు నన్ను పరిచయం చేసి మండల ప్రజా ప్రతినిధిగా ఎన్నుకున్న ప్రతి ఒక్క వాటర్ కి ధన్యవాదాలు తెలియజేశారు, వేముల భారతి మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పై ఎన్నో పోరాటాలు చేపట్టానని ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ముందు వరుసలో ఉన్నానని అంతేకాకుండా కరోనా కష్టకాలంలో సైతం ప్రజలకు మా వంతు చేయూత అందించామని, దిశా ప్రొటెక్షన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా మహిళా సాధికారత కోసం జిల్లా వ్యాప్తంగా పాటుపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అమే అన్నారు అంతేకాకుండా రానున్న రోజుల్లో ఏ హామీలను అయితే ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి కృషి చేశాము ప్రజల పక్షాన పోరాడి ఆ హామీలను సైతం పూర్తిస్థాయిలో నెరవేర్చడానికి నా వంతు కృషి చేస్తానని ప్రజల ఆశీర్వాదంతో రాజకీయాలలో ముందుకు వెళతానని ఆమె అన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణీ



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన చెన్నూరి సాయికి అనారోగ్య కారణంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫార్సు మేరకు మంజూరైన చెక్కు ఈ రోజు గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు వారికి చెక్కు అందజేయడం జరిగింది మట్టా రవి అన్నపురెడ్డి శేషులు షేక్ నాగుల్ మీరా షేక్ హుస్సేన్ పులిపాటి గోపి తదితరులు ఉన్నారు.

# ఈ పంట నమోదు ను పరిశీలించిన వ్యవసాయ అధికారి. ఎస్ కె మహమ్మద్

**అర్ధవీడు,తెలంగాణ ముచ్చట్లు :** ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం మండలంలోని బోగోలు గ్రామ పంచాయితీ పరిసర ప్రాంతాలలో ఈ పంట నమోదు కార్యక్రమాన్ని మంగళవారం మండల వ్యవసాయ అధికారి షేక్ మహమ్మద్ పరిశీలించారు. రైతన్నలకు పలు సూచనలు ఇచ్చారు. రైతు సోదరులు ఈ ఏడాది ఖరీఫ్ సీజన్లో సాగు చేస్తున్నటువంటి పంటలను సంబంధించి ఆధార్ కార్డు పొలానికి సంబంధించిన పత్రాలను రైతు సేవా కేంద్రంలో సంప్రదించి గ్రామ వ్యవసాయ సహాయకులు ద్వారా పంట నమోదు చేయించుకోవాలని అన్నారు. అన్ని గ్రామ పంచాయతీలలో ఈ పంట కార్యక్రమం మొదలందని రైతన్నలు తప్పనిసరిగా తమ పంటను ఈ క్రాప్ చేయించుకోవాలని అన్నారు.



# కాజీపేట లో ఘనంగా జయశంకర్ జయంతి

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు:**తెలంగాణ రాష్ట్రం కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ 84వ జయంతిని కాజిపేట్ చౌరస్తాలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు గబ్బెట శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన టిఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి నార్లగిరి రమేష్ హాజరై మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ కాంక్షలు కను మరుగున పడకుండా తన జీవితాన్ని త్యాగం చేసి తెలంగాణ ప్రజలను ఏకం చేసిన గొప్ప త్యాగశీలి అని కొనియాడారు. రాష్ట్ర సాధన లక్ష్యంగా ప్రతి ఒక్కరిని తెలంగాణ ఉద్యమకారులుగా మల చిన జయశంకర్ కలలను కెసిఆర్ త్రాగునీరు, సాగునీరు అందించడానికి ప్రాజెక్టులు కట్టే వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీగా నామకరణం చేశారని తెలిపారు. భూపాలపల్లి జిల్లాకు జయశంకర్ భూపాలపల్లిగా నామకరణం చేసినారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షులు పాలడుగుల శివకుమార్, సుంచు అశోక్, శృంగారపు బిక్షపతి తండమల్ల వేణు, కొండ శంకర్, ప్రభాకర్, సర్వర్, ఎండి హుస్సేన్, ఉమ్మడి రవి, సిరిపాక కుమార్, గబ్బేట కరుణ్ సిద్ధూ లు తదితరులు పాల్గొన్నారు

# జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**ఆచార్య కొత్తపల్లి జయశంకర్ ఆశయాల సాధన కోసం మనమంతా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టర్, కలెక్టరేట్ లో సమావేశ మందిరంలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆచార్య జయశంకర్ జీవిత చరిత్ర సంబంధించిన ముఖ్యమైన ఘట్టాలను జిల్లా ఉన్నతాధికారులు స్మరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో ఆచార్య జయశంకర్ పాత్ర మరువలేనిదని అన్నారు. 1969 తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నారని, ఉద్యమానికి మార్గదర్శకంగా నిలిచి సలహాదారులుగా పని చేశారని, తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకగా ఆచార్య జయశంకర్ నిలిచారని కలెక్టర్ తెలిపారు. ఆచార్య కొత్తపల్లి జయశంకర్ కు తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో మంచి ప్రావీణ్యం ఉండేదని, స్వరాష్ట్రం సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేసారని, రాష్ట్ర అభివృద్ధి కొరకు మంచి ప్రణాళికలు సైతం రూపొందించారని, ఆయన ఆశయాల సాధన కోసం మనమంతా సమిష్టిగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో త్వరలో యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు

విశాఖపట్నం జిల్లా ప్రతినిధి ఆగస్టు : 6 ఆంధ్రప్రదేశ్ లో యూట్యూబ్ అకాడమీ.. యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో సీఎం చంద్రబాబు చర్చలు..ఆన్‌లైన్‌లో యూట్యూబ్ గ్లోబల్ సీఈవోతో చర్చలుజరిపినట్లుగా సీఎం చంద్రబాబు ట్వీట్. లోకల్ పార్టనర్లతో కలిసి యూట్యూబ్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఆహ్వానం..

# ఎర్రతోగు గ్రామానికి సిపిఎం జిల్లా కమిటీ, చేయూత



**కుక్కునూరు డివిజన్ : ఆగస్టు 6, తెలంగాణ ముచ్చట్లు :** వేలేరుపాడు మండలంలోని గోదావరి వరద బాధితులకు సిపిఎం పార్టీ ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎర్రతోగు గ్రామానికి మంగళవారం నాడు నిత్యవసర సరుకులు పంపిణీచేయటం జరిగింది. ఈ సందర్భంగాఏలూరు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. రవి మాట్లాడుతూ వేలేరుపాడు మండలంలోని ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు గోదావరి వరదలు గ్రామాలకు గ్రామలే నీట మునిగి , బయటకి రావటానికి నేటికీ అనేక ఇబ్బందులు పడుతున్న గ్రామాలు ఉన్నాయనీ ఏ రవి పేర్కొన్నారు.. గత3 నెలలుగా మండలం లో ప్రజలు, వ్యవసాయ కూలీలు ఉపాధి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, చేసిన ఉపాధి హామీ పథకం పని డబ్బులు పడకపోడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవలసిన దుస్థితి నెలకొన్నది ఆయన అన్నారు.ఉపాధి హామీ పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలనిప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ప్రభుత్వం సాయం ఏదైనా మండలాన్ని యూనిట్ గా తీసుకొని ఇవ్వాలని ఏ రవి కోరారు.ఏజెన్సీ ప్రాంతమంతటా ఏకాదటిగా కురస్తున్న వర్షలకు విషజ్వరాలు కూడా విపరీతంగా వస్తున్నాయని, ప్రతి గ్రామం లో హెల్త్ క్యాంపు లు నిర్వహించాలని అనంతరం కొండ రెడ్డి గ్రామం ఎర్రతోగు వాళ్ళకినిత్యవసరసరుకులు,బియ్యం,ఉల్లిపాయలు,బెండకాయలు,వంట పాత్రలు,దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తెల్లం,రామకృష్ణ.జిల్లా కమిటీ సభ్యులు మడివి దుర్గారావు, మండల కార్యదర్శి ధర్ముల రమేష్, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు కుంజా నవీన్ ప్రసాద్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వరి నాట్లతో నిరసన

## గ్రామాల్లో కుంటిపడిన శుభ్రత



**మిడ్జిల్: తెలంగాణ ముచ్చట్లు :** మిడ్జిల్ గ్రామాల లోని దారులలో రోడ్ల గుంతలు ఏర్పడి నీరు నిలిచి పాదాచారులకు ఇబ్బంది పడుతున్న పట్టించుకోని అధికారులకు కనువిప్పు కలిగిన మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం అంతర్గత రోడ్లపై నీరు నిల్వ ఉన్న చోట్ల వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని పక్కదారి పట్టించడానికి స్వచ్ఛదనం పచ్చదనం అనే ఒక కొత్త నాటకాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. మిడ్జిల్ గ్రామంలోని అంతర్గత రోడ్లన్నీ వర్షపు నీటితో నిలిచి గ్రామంలోని ప్రజలంతా చికెన్ గున్య బారిన పడుతున్న పట్టించుకోని అధికారులకు కనువిప్పు కలగాలనే ఉద్దేశంతో మురికిమయమైన రోడ్లపై వరి నాట్లు వేసి రోడ్ల దుస్థితిని అధికారుల దృష్టికి తీసుకురావడం జరుగిందని అన్నారు. గ్రామంలో ప్రజలు రోగాలతో ఇబ్బందులు పడుతున్న కనీసం పది రోజులకు ఒకసారైనా అధికారులు మురికిమయమైన రోడ్లపై బ్లీచింగ్ పౌడర్ చల్లలేని దుస్థితిలో ఉందన్నారు. గ్రామంలోని సిసి రోడ్లను కనీసం నెలకొకసారి కూడా ఊడిపించలేని దుస్థితి నెలకొందన్నారు. గుంతల మయమైనటువంటి రోడ్లను పూడ్చి రోడ్లపై నీరు నిల్వ లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని మండల బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు పట్నం జంగిలయ్య, బీర్ల చంద్రశేఖర్, వడ్డే బాలు, యాదయ్య,నవీన్,రాములు, రాఘవేందర్,శేఖర్, చింటూ, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల ను సన్మానించిన కొత్తగూడెం సహకార సంఘం అధ్యక్షులు మండే, పాలకవర్గం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు : ఆగస్టు 06:**ఇటీవల రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా నియమితులైన ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ను కొత్తగూడెం కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు మండే వీరహన్మంతరావు తోపాటు పాలకవర్గం సభ్యులు ఘనంగా సన్మానించారు. మంగళవారం కొత్తగూడెం సొసైటీ ద్వారా రుణమాఫీ రైతులకు తిరిగి రుణాలు పంపిణి సందర్భంగా అతిధిగా పాల్గొన్న కొత్వాల ను శాలువా, పూలమాలతో సత్కరించారు.

**కొత్వాల ను అభినందించిన డి సి సి బి చైర్మన్ దొండపాటి**

కొత్తగూడెం సొసైటీ ద్వారా రుణాల పంపిణి కార్యక్రమానికి విచ్చేసిన డి సి సి బి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ గా నియమింపబడిన కొత్వాల ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం సొసైటీ వైస్ చైర్మన్ జగన్, పాలకవర్గం సభ్యులు, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కోండం వెంకన్న, పైడిపల్లి మహేష్, ఉండేటి శాంతివర్ధన్, బొందిల శేషగిరి తదితరులు పాల్గొన్నారు.



# యువత జయశంకర్ సార్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

## - మాజీ ఎంపి నామ నాగేశ్వరరావు

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎం.పి నామ నాగేశ్వరరావు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నామ మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజలు కలకాలం గుర్తుంచుకునే మహోన్నత వ్యక్తి అని అన్నారు. జయశంకర్ సార్ తెలంగాణ రాష్ట్ర సాధనే ఆశగా, శ్వాసగా జీవించారన్నారు. జీవితం మొత్తం ప్రజా శ్రేయస్సు, తెలంగాణ ఉద్యమానికే ధారపోసిన ఆయన ఆశయం స్ఫూర్తిదాయకమన్నారు. నామ మాట్లాడుతూ, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి కొరకు అడుగులు వేశారన్నారు. జీవితాంతం తెలంగాణ కోసమే తపించి, తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరుబాట చూపిన తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొ. జయశంకర్ సార్ అంటే మాజీ సియం కేసిఆర్ కు అమితమైన గౌరవం ఉందని, అందుకు నిదర్శనంగానే రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఒక జిల్లాకు, అలానే ఒక విశ్వవిద్యాలయానికి కూడా జయశంకర్ సార్ పేరు పెట్టారని నామ పేర్కొన్నారు. నేటి యువత జయశంకర్ సార్ స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రజా హితం, ఆర్థికాభివృద్ధి, సాంస్కృతిక వారసత్వం, విద్య, సామాజిక న్యాయం వంటి అంశాల్లో జయశంకర్ సార్ ఆశయాలను సాకారం చేయాలని నామ ఆకాంక్షించారు. ప్రొ. జయశంకర్ సార్ తెలంగాణ జన హృదయాల్లో సదా నిలిచి ఉంటారని నామ నాగేశ్వరరావు అన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :**తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఎనలేని కృషి చేశారని అడిషనల్ డీసీపీలు నరేష్ కుమార్, ప్రసాద్ రావు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ కార్యాలయంలో మంగళవారం ఆయన చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ కోసం చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. తొలిదశ నుంచి మలి దశ ఉద్యమం దాకా తెలంగాణ సాధన దిశగా ప్రొఫెసర్ జయశంకర్ చేసిన పోరాటస్ఫూర్తిని కొనియాడారు. భవిష్యత్ తరాలకు గుర్తుండిపోయేలా తన సంకల్పబలంతో నిర్విరామంగా అలుపెరుగని పోరు సాగిస్తూ..స్వరాష్ట్ర సాధనకు ఆయువుపట్టుగా నిలిచి అందరి హృదయాల్లో చెదరని ముద్ర వేశారని అన్నారు. కార్యక్రమంలో సీసీఆర్బీ ఏసీపీ సాంబరాజు, ఏవో అక్తరూనీసాబేగం,సెక్షన్ సూపరింటెండెంట్ జానకీరాం , మినిస్ట్రీయల్ స్టాఫ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU



# పశు వైద్య శాల ఆవరణంలో వనమహోత్సవం

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామ పశు వైద్యశాల ఆవరణంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటడం జరిగిందని పశు వైద్యులు రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఈ రాజేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి పర్యావరణాన్ని రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల డాక్టర్ శ్యామ్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది రుక్మద్దీన్, వైద్య సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# జెడ్పిహెచ్ఎస్ ఎర్రబెల్లి పాఠశాలకు మైక్ సెట్, ఆమ్ప్లిఫైర్ వితరణ



**వేలేరు, తెలంగాణ ముచ్చట్లు :** నర్సంపేట డి ఇ, స్వగ్రామము ఎర్రబెల్లి కి చెందిన నాగెల్లి సదానందం అతని కుమారుడు నవనీత్, కూతురు అక్షయలు జెడ్పిహేచెస్ ఎర్రబెల్లి పాఠశాలకు రూ 16500 విలువగల 40 వాట్స్ అహుజా ఆమ్ప్లిపియర్ ను పాఠశాలకు బహుకరించారు. ఈ సందర్బంగా పాఠశాల హెచ్ ఎం మొగిలిచెర్ల చంద్రమౌళి, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ తాళ్లపల్లి మంజుల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి మంగళవారం మైక్ సెట్, ఆమ్ప్లిఫైర్ను ప్రారంబించారు. ఈసందర్బంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాద్యాయ బృందం సదానందం వారి కుటుంబ సభ్యులకు నవనీత్, అక్షయలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# వాయనాడ్ బాధితులకు అండగా నిలుద్దాం

## -సిపిఐఎం మదనాపురం మండల కార్యదర్శి వెంకట్ రాములు



**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** కేరళలోని వాయనాడ్ వరద బాధితులకు అండగా నిలుద్దామని సీపీఐఎం మదనాపురం మండల కార్యదర్శి వెంకట్ రాములు అన్నారు. బాధితులకు చేయూతను అందించేందుకు మదనాపురం మండల కేంద్రములో మంగళవారం నాడు నిధుల సేకరణ చేపట్టారు. మొత్తం6000/- విరాళాలు అంద్యాయి. ఈ సందర్బంగా వారు మాట్లాడారు. కొండ చరయలు విరిగి పడి వందలాది మంది మరణించడమే కాకుండా వరదలో ఎంతో మంది గల్లంతు కావడం చాలా ఘోరమని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆత్మీయ కుటుంబాలను కోల్పోయిన కుటుంబాలు కోలుకోవాలని ఆకాంక్షించారు. సేకరించిన నిధులను వారికి అందేవరకు పార్టీ శాఖ చొరవ తీసుకుంటుందని వెల్లడించారు. వారి కుటుంబాల పట్ల దాతలు సహకారం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా విరాళాలు అందిన వారికీ ప్రతి ఒక్కరి కృతజ్ఞతలు తెలుపుతున్నాం. కార్యక్రమంలో సీపీఐఎం పార్టీ మండల నాయకులు కోటకొండ చెన్నయ్య,చీర్ల ప్రసాద్, చిరంజీవి. మొగిలి,లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

# జక్కంపూడిని స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాలకు వచ్చా

## -దివంగత మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహానికి ఘన నివాళి -రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్ఛార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం,తెలంగాణ ముచ్చట్లు :** దివంగత నేత, మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావు నాయకత్వం తమలాంటి వారికి స్ఫూర్తిదాయకమని, ఆయన సేవ దృక్పథానికి ఆకర్షితుడై తాను రాజకీయాల్లోకి వచ్చానని రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం రాజమహేంద్రవరంలోని స్థానిక కంబాల చెరువు జంక్షన్ వద్ద స్వర్గీయ జక్కంపూడి రామ్మోహన్ రావు విగ్రహానికి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. వైఎస్ఆర్సిపి పరిశీలకులు, నగర పార్టీ మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్ అధ్యక్షతన జక్కంపూడి రామ్మోహన్ రావు 71వ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. దివంగత జక్కంపూడి రామ్మోహన్రావు తనయుడు రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ప్రస్తుత వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు జక్కంపూడి రాజా, రుడా చైర్మన్ మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, వైయస్సార్సీపి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్, జక్కంపూడి రామ్మోహన్ రావు మరో తనయుడు జక్కంపూడి గణేష్, రుడా మాజీ చైర్మన్ మేడపాటి షర్మిల రెడ్డి, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, డిసిసిబి చైర్మన్ ఆకుల వీర్రాజు, మాజీ కార్పొరేటర్లు అడపా అనిల్, మానే దొరబాబు, బొంత శ్రీహరి, ప్రసాదుల హరి, కేబుల్ శ్రీను, ఇసుకపల్లి శ్రీనివాస్, కుక్కా తాతబ్బాయి, అరవ సురేష్ కస్సే రాజేష్, కాటం రజనీకాంత్, గుత్తుల మురళీధర్, నాయకులు తగరం సోంబాబు, నరవ గోపాలకృష్ణ, డాక్టర్ లంక సత్యనారాయణ, నీలి ఆనంద్, వినయ్, వై కే ఎల్, రెడ్డి, అన్నపూర్ణ రాజు, దుంగా సురేష్, సంసాని చంటిబాబు, ఆటో డ్రైవర్లు, వివిధ ట్రేడ్ యూనియన్ నాయకులు, అభిమానులు, విద్యార్థులు పాల్గొని ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహన్ రావును స్ఫూర్తిగా తీసుకొని తాను రాజకీయాలకు వచ్చానని అన్నారు. రాజకీయాలలో జక్కంపూడి ఎందరికో స్ఫూర్తి అని అన్నారు. పేదల సమస్యలను పరిష్కరించడంలో ఆయన ముందు ఉండే వారిని అన్నారు. జక్కంపూడి తనకు అత్యంత సన్నిహితులని పేర్కొన్నారు. జననేత జక్కంపూడి ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారుల ఆధ్వర్యంలో

# గద్దర్ అన్నకు ఘనమైన నివాళి




**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :** ప్రజా యుద్ధ నౌక గద్దర్ గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లా అమరవీరుల స్థూపం వద్ద ఘనమైన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అమరవీరుల స్వరూపం నుండి పాత బస్టాండ్ వరకు కళాకారులు ఆటపాటలతోప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర సాధనలో గద్దర్ గారి పాత్ర మరువలేనిదని ఆయన చేసిన ప్రజా ఉద్యమం ఆటపాటను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆయన చూపించిన బాటలో కళాకారులందరూ ముందుకు నడుస్తూ ఆయన ఆశయ సాధన కోసం ముందుకు పోతామని తెలిపారు,ఈ సందర్భంగా ప్రజా పాలన ముఖ్యమంత్రి గౌరవనీయులు రేవంత్ రెడ్డి గారిని గద్దర్ గారి ఆశయ సాధనలో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథిలో కొంతమంది కళాకారులకు గత ప్రభుత్వం ఉద్యోగ అవకాశం కల్పించారూ కానీ ఎంతోమందిని నిరుద్యోగ కళాకారులు కళ ను పాటను నమ్ముకుని ఉన్నారు అలాంటి నిరుద్యోగ కళాకారుల కుటుంబాలలో ఈ ప్రజా ప్రభుత్వం వెలుగులు నింపాలని మరి కొంతమంది కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పించాలని వేడుకొన్నారు గద్దర్ గారి ఆశయ సాధనను ముందుకు తీసుకుపోతూ ప్రజా పాలన ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన కళాకారులు ఈ ప్రభుత్వాన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుపోతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సేన నిరుద్యోగ కళాకారులు అధ్యక్షులు గుడిపల్లి పుల్లారావు ప్రధాన కార్యదర్శి ఆరెంపుల సతీష్ మహిళా అధ్యక్షురాలు పత్తిపాటి లక్ష్మీకాంతం కోశాధికారి పెద్దపాక విజయ్ కుమార్ సహాయ కార్యదర్శి కాలంగి లలిత జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మనోజ్ ప్యాడ్ లక్ష్మణ్ మోదుగు గోవిందు డప్పు శ్రీకాంత్ డోలక్ నరేష్ నాగులు మీరా అనిత నరసింహారావు డప్పు వెంకట్ రాజు గోపి రాంబాబు మహేష్ నరేందర్ తదితర కళాకారులు పాల్గొని నివాళులర్పించారు.

# మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించిన డిఎల్పిఓ సాంబిరెడ్డి

**శామీర్ పేట, తెలంగాణ ముచ్చట్లు :** మూడుచింతలపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారం డిఎల్పిఓ సాంబిరెడ్డి పర్యటించారు. కొల్తూరు గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళ్ళు అర్పించారు. అనంతారం గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో రికార్డులను తనిఖీలు నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు స్వచ్ఛదనం పచ్చదనంపై పలు సూచనలు చేయడం చేశారు. వర్షాకాలం సందర్భంగా గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు పాగింగ్ చేస్తూ, బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని అన్నారు. వీధుల్లో రోడ్లపై వన నిరు నిల్చకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




# ఐ ఆర్ సి టి సి ద్వారా సప్త జ్యోతిర్లింగాల దర్శనం

## ఐ ఆర్ సి టి సి జోనల్ ఇంచార్జ్ డి ఎస్ జి పి కిషోర్

**కాజీపేట్ తెలంగాణ ముచ్చట్లు :** కాజీపేట , వరంగల్ రైల్వే స్టేషన్ల మీదుగా ఐఆర్‌సిటిసి ద్వారా ఏడు జ్యోతిర్లింగాలను దర్శించుకునే విధంగా టూర్ ప్యాకేజీని ప్రవేశపెట్టినట్లు ఐఆర్‌సిటిసి జోనల్ ఇంచార్జ్ డిఎస్‌జిపి కిషోర్ తెలిపారు. ఈ యాత్ర ఆగస్టు 17వ తేదీన విజయవాడ నుండి ప్రారంభమై అదే నెల 28వ తేదీ వరకు సాగుతుందని ఆయన తెలిపారు. యాత్ర మొత్తం 11 రాత్రులు 12 పగలు ఉంటుందన్నారు ఈ యాత్ర ప్రత్యేకమైన భారత్ గౌరవ్ అనే టూరిస్ట్ ట్రైన్ ద్వారా జరుగుతుందన్నారు. ఈ యాత్ర విజయవాడ, మధిర, ఖమ్మం ,డోర్నకల్ ,మహబూబాద్ , వరంగల్, కాజీపేట, జనగాం ,భువనగిరి, సికింద్రాబాద్ ,నిజామాబాద్, నాందేడ్, పూర్ణ స్టేషన్ల మీదుగా సాగనున్నది. యాత్రలో భాగంగా ఉజ్జయినిలో గల మహేశ్వర మరియు ఓంకారేశ్వర జ్యోతిర్లింగములు,ద్వారకలో గల నాగేశ్వర జ్యోతిర్లింగం, సోమనాథ్ లో గల సోమనాథ జ్యోతిర్లింగం, పూణేలో గల భీమశంకర జ్యోతిర్లింగం, నాసిక్ లోని త్రయంబకేశ్వర జ్యోతిర్లింగం ,ఔరంగాబాద్ లోని గృశ్నేశ్వర జ్యోతిర్లింగం మరియు తదితర పుణ్యక్షేత్రాలను దర్శిస్తామన్నారు. ఈ యాత్ర రైలులో నాన్ ఏసీ క్లాస్ 20590, 3%ూఎ% క్లాస్ 33015, 2%ూఎ% 43355 టికెట్లు అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. ఇందులో హోటల్ రూములు, భోజనం ,రోడ్డు రవాణా , ప్రయాణబీమా ,టూరిస్ట్ కార్డ్స్ సీసీ కెమెరాలతో కూడిన సెక్యూరిటీతో ప్రయాణం సాగుతుందని తెలిపారు. టికెట్ బుకింగ్ కోసం , ,8287932229, 9287932228,9281030711, 9281030712 సెల్ నెంబర్లను సంప్రదించాలని ఇతర పూర్తి వివరాలకు www.Irctctou rism.com వెబ్సైట్ ని చూడాలని ఆయన తెలిపారు.




# మాదాసి కుర్వలను అన్ని విధాలుగా ఆదుకుంటాం

**మక్తల్, తెలంగాణ ముచ్చట్లు:** మాదాసి కుర్వలను తమ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన నివాసంలో మాదాసి కుర్వ,మాదారి కుర్వ సంఘం నాయకులు కలిసి ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. మాదాసి కుర్వలకు ఎస్సీ సర్టిఫికెట్లను అందజేయాలని, అదే విధంగా గత ప్రభుత్వ హయాంలో ఉచిత గొర్రెల పథకంలో భాగంగా డీడీలు కట్టిన వారికి గొర్రెలు ఇవ్వలేదని, అలాంటివారికి తిరిగి నగదు అందజేయాలని కోరారు. దీంతోపాటు నూతనంగా ఏర్పాటు చేసే పశువుల సంతలో గొర్రెలు, కోళ్లకు సైతం స్థలం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, తాలూకా అధ్యక్షులు వెంకటయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలరాజు, తాలూకా గౌరవాధ్యక్షులు ముస్లాయిపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి నర్సింహులు, భూత్పూర్ హన్మంతు, శ్రీనివాస్ టీచర్, లింగప్ప, లింగం, పంచలింగాల బీరప్ప, భూత్పూర్ బత్తలప్ప, ఇతర మాదాసి కుర్వ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU TELTEL12273 తెలుగు దిన పత్రిక
బుధవారం 7 -08- 2024
వరంగల్




# హెల్త్ క్యాంప్ విజయవంతం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ని నేరడ ఉపకేంద్ర పరిధిలో ని కోమాట్లగూడెం గ్రామం లో డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించి జ్వరాలు వున్న వారికి రాపిడ్ మలేరియా డెంగీ రక్త పరీక్షలు చేసి చిరు వ్యాధులకు చికిత్స చేశారు. ఈ కార్యక్రమం లో పల్లె దావకాన డాక్టర్ పఠాన్సోహెల్ హెల్త్ సూపర్వైజర్ రేచల్ రాణి సిస్టర్ పద్మావతి ఆశలు బేబీ దీనమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాజీపేట జంక్షన్ ముందు ఘనంగా జయశంకర్ జయంతి, గద్దర్ ల వర్ధంతి వేడుకలు



కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు: తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ సిద్ధాంతకర్త స్వర్గీయ ప్రొఫెసర్ కొత్తపెల్లి జయశంకర్ జయంతి ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ ప్రధమ వర్ధంతి సందర్భంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఇరువురు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రైల్వే ఎంప్లాయిస్ జే ఏ సి చైర్మన్ కొండ్ర నర్సింగారావు అధ్యక్షత వహించగావారి సేవల గురించి వక్తలు ప్రసంగించారు, ఈ కార్యక్రమంలో బుంగ జ్యోతి రమణ, గుర్రపు సుధాకర్ రావు, గాజాల గోవర్ధన్, నాగపుర శివ,రవీందర్, ఎప్నేజర్, ముప్పిడి రమేష్, మూర్తి, అంకేశ్వరపు రవి, కోటేశ్వర్, తోపాటు రైల్వే కార్మిక సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

## శుభాకాంక్షలు తెలిపిన దేవర్పుల కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ ముచ్చట్లు దేవరుప్పుల:పాలకుర్తి శాసనసభ్యురాలు ఝాన్సీ యషశ్విని రెడ్డి మంగళవారం అమెరికా బయలుదేరారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన లో భాగంగా ఎమ్మెల్యే అమెరికా వెళుతున్నారు.నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి ఇప్పటికే అమెరికా వెళ్లి ముఖ్యమంత్రి అమెరికా టీం లో వ్యవహారాలు చూస్తున్నారు.నేటి ఉదయం ఎనిమిది గంటలకు ఎమ్మెల్యే దంపతులు బయలుదేరగా దేవరుప్పుల మండలం నుండి పార్టీ మండల అధ్యక్షులు నల్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఎమ్మెల్యే దంపతులతో బంజారాహిల్స్ లోని వారి నివాసం నుండి విమానాశ్రయం వరకు వెళ్లారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే పార్టీ కార్యకర్తలకు అభివాదం చేశారు.

# 500 కోట్ల రూపాయలతో వనపర్తి నియోజకవర్గం లో విద్యాభివృద్ధి

- హరిజనవాడ పాఠశాలను దత్తత తీసుకున్నట్లు ప్రకటన
- విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ
- వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: వనపర్తి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాదాపు 500 కోట్ల రూపాయలను కేటాయించినట్లు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని హరిజనవాడ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి హాజరైన ఆయన ముందుగా తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ గారి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..... వనపర్తి నియోజకవర్గంలో పెబ్బేరు, ఖిల్లా ఘనపురం, మామిడిమాడ, పాఠశాలలతో పాటు హరిజనవాడ పాఠశాలను సైతం దత్తతకు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఈ పాఠశాలలను ఆరు నెలల్లో పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 30 వేల మంది ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు పదోన్నతులు, బదిలీలు నిర్వహించామని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యనిభ్యసించిన వనపర్తి పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు 500 కోట్ల రూపాయలు కేటాయించి అభివృద్ధి పరచనున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్యవస్థను పూర్తిగా పటిష్టపరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అంగన్వాడి కేంద్రాలలో 3వ తరగతి వరకు విద్యనభ్యసించిన అనంతరం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో డిగ్రీ వరకు చదువుకునేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో విద్య వైద్యం నీటిపారుదలపై ప్రత్యేక దృష్టి సారించమని ఎమ్మెల్యే పేర్కొన్నారు . ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, స్థానిక కౌన్సిలర్లు పాఠశాలల ఉపాధ్యాయులు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జాతిపితగా ప్రొ" జయశంకర్ సార్ ను ప్రకటించాలి

## -ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు



ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు : నగరంలో మంగళవారం మయూరి సెంటర్ అమరవీరుల స్తూపం వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫారం ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ , ప్రజా గాయకుడు గద్దర్ , ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ జహీర్ అలీ , తెలంగాణ చిన్నమ్మగా పేరుందిన సుష్మ స్వరాజ్ చిత్రపటాలకు పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు . వీరు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు లో ఎంతో సహకరించారని వీరి త్యాగ ఫలితమే తెలంగాణ ఏర్పడిందని అలాగే వారు చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు . ఇలాంటి మహనీయులను మనం కోల్పోవడం చాలా బాధాకరమని ఒక నిమిషం మౌనం పాటించారు . ఇంకా వారు జీవించి ఉంటే మరెన్నో ఉ ద్యమాలకు నాంది పలికి మరెన్నో సాధించేవారమని పేర్కొన్నారు . ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు , డోకూపర్తి సుబ్బారావు , పగడాల నరేందర్ , కొప్పెర జానకి రాములు , బచ్చుల పద్మచారి , అడప ప్రవీణ్ కుమార్ , గజ్జి సుధాకర్ , లింగన బోయిన సతీష్ , బత్తిని మధు గౌడ్ , పమ్మి రవి , చెరుకుపల్లి నాగేశ్వరావు , పెల్లూరి విజయకుమార్ , బాసాటి హనుమంతరావు , బెల్లంకొండ నాగేశ్వరావు , దరిపల్లి వీరబాబు , దొడ్డ శ్రీనివాస్ రెడ్డి , తీగల రాము , రెడ్డి బోయిన వరలక్ష్మి , రచ్చ రామారావు , కామని అనంతలక్ష్మి , స్వరూప , ధనలక్ష్మి , కృష్ణవేణి , పద్మ , జయమ్మ తదితరులు పాల్గొన్నారు .

# పెంటపాడు లో చిల్లర దొంగతనాల జోరు

పెంటపాడు, తెలంగాణ ముచ్చట్లు : మండల ప్రధాన కేంద్రమైన పెంటపాడు లో చిల్లర దొంగతనాలు జోరుగా సాగుతున్నాయి. గ్రామంలోని కొంతమంది యువత గంజాయి మద్యం మత్తులో చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. గ్రామంలోని ఎస్సీ కాలనీ హరిజన పేట కనసుందర్ నగర్కు చెందిన కొంతమంది యువకులు ముత్తు కు బానిసలై దొంగతనాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఇంటి బయటపెట్టిన మోటార్ సైకిల్, నీళ్లు తోడే మోటర్లు, బిందులు తదితర వాటిని దొంగిలించి విక్రయించుకుంటున్నారు.



# కొత్తగూడెం ఏరియాలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, తెలంగాణ ముచ్చట్లు : కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడకను నిర్వహించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఆచార్య కొత్తపల్లి జయశంకర్ తెలంగాణ సిద్ధాంత కర్తగా తొలిదశ ఉద్యమ జ్యోతిగా పేరు పొందారని అన్నారు. ఆయన ఉన్నత విలువలకు, నీతి నిజాయితీలకు ప్రతిరూపంగా జయశంకర్ నిలుస్తారని, ఆయన జీవితం అందరికీ ఆదర్శప్రాయమని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం కొరకు ఆయన అహర్నిశలు కృషి చేశారని అలాగే రాష్ట్రం ఏర్పాటు కొరకు ఆమరణ నిరాహార దీక్ష యందు, రాష్ట్ర ఏర్పాటు కొరకు నిర్వహించిన అనేక సమ్మేలలో కూడా పాల్గొన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం తో పాటు ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ కొత్తగూడెం ఏరియా, జె.గట్టయ్య, ఐఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ కొత్తగూడెం ఏరియా ఎండి. రజాక్, ఎజిఎం (సివిల్) సిహెచ్.రామకృష్ణ, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఎన్విరాన్మెంట్ ఎస్.ఓ.ఎం టి.సత్యనారాయణ, పర్చేస్ డిపార్ట్మెంట్ ఇన్చార్జి బి మాధవ్, డివై. పిఎం ఎం. శ్రావణ్ కుమార్, సీనియర్ పిఓ ఎం. మురళి, సింగరేణి సేవ సమితి కోఆర్డినేటర్ సిహెచ్.సాగర్ మరియు జిఎం కార్యాలయ ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో ఎవరికి తలొగ్గొద్దు

## - ఎమ్మెల్యే అంజిబాబును కలిసిన సిఐ నాగరాజు, టూ టౌన్ ఎస్సై రెహమాన్





భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో ఎవరి ఒత్తిళ్లకు కూడ తలొగ్గాల్సిన పని లేదని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు(అంజిబాబు) సూచించారు.భీమవరం వన్ టౌన్ సిఐగాబాధ్యతలు చేపట్టిన ఎం నాగరాజు,టూ టౌన్ ఎస్సై రెహ మాన్ లుమర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే అంజిబాబునుకలిశారు. ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూపట్టణం లోను రూరల్ పరిధిలోనూ ప్రత్యేకం గా మహిళా రక్షణ విషయంలో చొరవ చూపాలని, అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండి వారిప సమస్యలను పరిష్కరించాలని అన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## తల్లిపాలు బిడ్డకు తొలి టీకా

రాయవరం, తెలంగాణ ముచ్చట్లు : నవజాత శిశువుల పట్ల తల్లులు పలు జాగ్రత్తలు వహించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు రమ్య , ఐసిడిఎస్ సూపర్వైజర్ పెర్సీ పేర్కొన్నారు. మంగళవారం చెల్లూరు గ్రామంలో జరిగిన తల్లిపాల వారోత్సవాలలో వారు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు తొలి టీకా అన్నారు. బిడ్డ ఎదుగుదలలో , రోగ నిరోధక శక్తి పెంపొందించడంలో తల్లిపాలు విలువైనవని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనంతలక్ష్మి , అంగన్వాడి కార్యకర్తలు , ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర గౌరవ డిజిపి ని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్



పామూరు,తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ ఏఆర్ దామోదర్ ఐ.పి.యస్ సోమవారం మంగళగిరి రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిశారు.

## తల్లిపాలు బిడ్డకు ప్రాణాధారం



పామూరు,తెలంగాణ ముచ్చట్లు : తల్లిపాలు బిడ్డకు ప్రాణాధారమని అమృతంతో సమానమైన, తల్లిపాలు పుట్టిన బిడ్డకు తప్పనిసరిగా తాగించాలని అంగన్వాడీ పామూరు సెక్టార్ సూపర్ వైజర్ గోళ్ళ పద్మజ అన్నారు.ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా పామూరు పవర్ ఆఫీస్, ఇస్లాంపేట పరిధిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న బాలింతలతో పద్మజ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించడం శ్రేయస్కరమని తెలిపారు.అమృతంతో సమానమైన ముర్రుపాలు తాగించడం వల్ల పుట్టిన బిడ్డకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు.బిడ్డకు తల్లిపాలు పుష్కలంగా అందించాలంటే తల్లి సమతుల్యమైన పౌష్టికాహారం తీసుకోవాలని సూపర్వైజర్ పద్మజ సూచించారు. అంగన్వాడీల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని తల్లి,బిడ్డ సురక్షితంగా ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు.తల్లిపాల ప్రాధాన్యత గురించి ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ అనూషా, అంగన్వాడీ కార్యకర్తలు షేక్ రమిజాబీ, షేక్ రూహి, అంగన్వాడీ హెల్పర్స్ షంషాద్, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కంభం తహసిల్దారు గా బాధ్యతలు చేపట్టిన వి కిరణ్.

అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా కంభం మండల తహసిల్దార్ గా వి. కిరణ్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ ఆర్ ఐ లు కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు అభినందనలు తెలియజేశారు.



## వై.యన్. కళాశాలలో రక్త దాన కార్యక్రమం




నరసావురం,తెలంగాణ ముచ్చట్లు : స్థానిక శ్రీ వై.యన్. కళాశాలలో ఎన్.ఎస్.ఎస్., ఎన్.సి.సి. మరియు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా. చినమిల్లి సత్యనారాయణ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని రక్త దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. చినమిల్లి మాట్లాడుతూ, 'నేటికీ రక్తదానం పై అనేక అపోహలు ఉన్నాయని, రక్తదానం చేయడం వల్ల బలహీనతకు దారితీస్తుందని చాలా మంది అనుకుంటుంటారని, అలాగే అనేక వ్యాధులకు దారితీస్తుందని అపోహ పడుతుంటారని, అయితే రక్తదానం అనేది మనందరి సమాజ బాధ్యతని, రక్తం మనకు ప్రకృతి ప్రసాదించిన అత్యంత విలువైన బహుమతని, రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమేనని, మనం ఇచ్చే రక్తం ఆ రోజు కాకపోయిన మరో రోజు ఎవరికో ఒకరికి ఉపయోగపడుతుందని, దానం చేసిన రక్తం ప్రమాదాలలో గాయపడిన వారికి, క్యాన్సర్ చికిత్స పొందుతున్న వారికి, ఇతర కారణాల వల్ల రక్త రుగ్మతలతో బాధపడుతున్న వారికి సహాయపడుతుందని, అయితే ప్రస్తుతం నిరుపేదలకు రక్తం కొరత ఏర్పడుతోందని, పలు స్వచ్ఛంధ సంస్థలు రక్త నిధి కేంద్రాలను ఏర్పాటుచేసి వాటి ద్వారా పేదవారికి ఉచితంగా రక్తాన్ని అందిస్తున్నాయని, ప్రాణాపాయ సమయంలో రక్తం అందక ఎంతోమంది తనువు చాలించాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి, కాబట్టి ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, రక్తం అనేక రకాలుగా ఉపయోగపడుతుందని, రక్తదానం ద్వారా రక్తాన్ని నిల్వ ఉంచి, అవసరమైనప్పుడు ఉపయోగించుకొని, ప్రాణాలను కాపాడవచ్చని, రక్తదానం సహాయంతో, రక్తంలోని ఎర్ర కణాలు, ప్లాస్మా లేదా ప్లేట్‌లెట్స్ అనేక విధాలుగా అవసరమైన వారికి ఉపయోగపడుతాయని, రక్త దానం చేయడం వలన అనేక ఉపయోగాలు మనకు ఉన్నాయని, శరీరంలోని ఐరన్ స్థాయిలను సమానంగా ఉంచుతూ, రక్తపోటు అదుపులో ఉంచి మనం ఆరోగ్యంగా ఉండడానికి దోహద పడుతుందని, గుండె జబ్బుల నివారణ, బరువు తగ్గుట, రోగ నిరోధక శక్తి పెంపొందడం, వంటి ఎన్నో ఉన్నాయని' వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. చింతపల్లి కనకారావు, కళాశాల అకడమిక్ అడ్వైజర్ ఆర్.వి.సుబ్బారావు, డీన్ డా. గంధం శ్రీ రామకృష్ణ, ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ఆఫీసర్లు యాకోబు, సోమేశ్వరి, ఎన్.సి.సి. ఆఫీసర్ శ్యాంబాబు, లయన్స్ క్లబ్ పి.డి.జి. మేకా శ్రీరామ్ సురేశ్, వి.డి.జి. పాపారావు నాయుడు, జెడ్.సి. డా. ఎస్.వి.రంగారావు, బ్లడ్ బ్యాంక్ చీఫ్ ఎం. సత్యనారాయణ , నర్సాపురం లయన్స్ ప్రెసిడెంట్ సుంకర రమేష్, దొండపాటి చిట్టిబాబు, ఆర్, ఆర్, కె, రాజు, పి, ఎస్, ఎన్, మూర్తి, అందే రంగారావు, అల్లూరి బాబూరావు, పాలకొల్లు లయన్స్ ప్రెసిడెంట్ డా.ప్రభాకర రెడ్డి, ఎస్.కామేశ్వర రావు, కళాశాల అధ్యాపకులు మరియు విధ్యార్థిని, విధ్యార్థులు పాల్గొన్నారు.

## చర్మ కారుల అందరికీ ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఇవ్వాలి

### - సంఘ జిల్లా అధ్యక్షులు యందం గాంధీ



పెంటపాడు,తెలంగాణ ముచ్చట్లు : చర్మకారుల వృత్తిదారులం దరికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించాలని చర్మకారుల సంఘ జిల్లా అధ్యక్షులు గాంధీ మండల అభివృద్ధి అధికారి బాలాజీ వెంకట రమణకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా యందం గాంధీ మాట్లాడుతూ చర్మకార వృత్తిపై మండలంలో వందల మంది జీవనోపాధికి పొందుతున్నారని అర్హత గల ప్రతి ఒక్కరికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్స్ ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. మండలంలో వందలాది మంది ఈ వృత్తిని నమ్ముకుని జీవిస్తున్నారని వారి కుటుంబ పోషణకి అవసరమయ్యే సామగ్రి అందించి అర్హత గల వారికి పెన్షన్ మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఈ వృత్తి చేసుకునే వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు మంజూరు చేసి, వృత్తి చేసుకునేందుకు తగిన పనిముట్లు పంపిణీ చేయాలని, చర్మకార వృత్తిదారులకు స్థలము చూపించి తగిన షెడ్లు నిర్మించి ఇవ్వాలని తమకు ప్రత్యేక సబ్సిడీ లోన్లు మంజూరు చేయాలని ఆయన కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో యందం రామకృష్ణ కిల్లాడి సందీప్‌లు పాల్గొన్నారు.

## అవినీతి అధికారులకు కళ్లెం వేసేందుకు భీమవరం ఎమ్మెల్యే వినూత్న ప్రకటన



భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : గత రెండు సంవత్సరాలుగా భీమవరం పట్టణంలో వివిధ శాఖల అధికారులు ఆయా రంగాల వ్యాపారస్తులు వద్ద అక్రమ వసూళ్ల విషయం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు దృష్టికి చేరడం తో వ్యాపారులకు ఆయన వినూత్నంగా సూచన చేశారు. భీమవరం నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న అన్ని రకాల వ్యాపారస్తులకు ఆయన చేసిన వినూత్న ప్రకటన ఆశ్చర్యాన్ని కలిగించింది. ఏ శాఖకు చెందిన అధికారైన తమ తమ వ్యాపారాల వద్దకు వచ్చి లంచాలు గానీ ,అక్రమ వసూళ్లు గాని చేసిన ఎడల తక్షణం తనకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాకాకుండా ఏ అధికారైన బెదిరిస్తే అతనిని తమ వ్యాపారాల వద్ద కూర్చోపెట్టి తనకు ఫోన్ చేస్తే తక్షణం వస్తానని చెప్పడం గమనార్హం. అయితే అంజి బాబు మాటలకు అధికారులు గౌరవం ఇస్తారో లేక తమ పంథాలోనే వెళతారో చూడాలంటే కొద్దిరోజులు ఆగాల్సిందే మరి! ( ఆదివారం పట్టణానికి చెందిన కొందరు వ్యాపారులు నిత్యం తమకు ఎదురవుతున్న లంచాల బెడదను అంజిబాబు దృష్టికి తీసుకువెళ్లడం పట్ల ఆయన ఈ విధంగా స్పందించినట్లు సమాచారం)




## అర్హులైన వారికి రేషన్ అందాలి

### - ఎన్ఫోర్స్మెంట్ డిటి అనిల్ కుమార్

అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం రేషన్ సరుకులు అందరికీ అందాలని ఎన్ఫోర్స్మెంట్ డిటి అనిల్ కుమార్ రేషన్ డీలర్లకు సూచించారు. గురువారం గిద్దలూరు లోని పలు రేషన్ దుకాణాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. వినియోదారులకు అందుబాటులో దుకాణాలను నిత్యం తేరిచి ఉంచాలని తూకంలో తేడాలు లేకుండా సరుకులు ఇవ్వాలని డీలర్లకు సూచించారు.బియ్యం పంపిణీ చేయకుండా అక్రమాలకు పాల్పడితే ఎటువంటి పరిస్థితుల్లో ఉపేక్షించే చేది లేదని తెలిపారు .ఎంఎల్ఎస్ పాయింట్ నందు డీలర్ వెళ్లి తూకం వేసుకొని సరుకులు తెచ్చుకోవాలని ఎవరైనా అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున గిద్దలూరు పోలీసులు



అర్ధవీడు, తెలంగాణ ముచ్చట్లు : ప్రకాశం జిల్లా గిద్దలూరు లో పోలీసులు మానవత్వం చాటుకున్నారు.ఓ వృద్ధుడు చెత్త కుప్పలో పడి ఉన్న విషయాన్ని గుర్తించిన అక్కడి ప్రజలు గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు సమాచారం అందించారు. దీంతో సిఐ సోమయ్య ఆదేశాల మేరకు వృదుడు ఉన్న ప్రాంతానికి చేరుకున్న పోలీసులు వృద్ధుడు ఉన్న పరిస్థితిని చూసి చలించి పోయారు.వృద్ధుడు మూగవాడు కావడంతో అతను ఎక్కడ నుంచి వచ్చాడో ఎందుకు ఇక్కడ ఉన్నాడో చెప్పలేని పరిస్థితిలో ఉన్న విషయాన్ని పోలీసులు గుర్తించారు. వృద్ధుడిని స్థానికంగా ఉన్నా సంజీవిని వృద్ధాశ్రమానికి తరలించి ఆశ్రయం కల్పించారు.వృద్ధుడి బంధువులు కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకునేందుకు సీఐ సోమయ్య ప్రయత్నించిన ఫలితం కనిపించలేదు. వృద్ధుడు తన కుటుంబ సభ్యులు పట్టించుకోరని ఇక్కడే అనాధాశ్రమంలో ఉంటానని సైగలు చేస్తూ పోలీసులకు తెలిపాడు. దిక్కు తోచని స్థితిలో పడి ఉన్న వృద్ధుడిని సీఐ సోమయ్య పోలీసు సిబ్బంది అనాధాశ్రమంలో ఆశ్రయం కల్పించడంపై గిద్దలూరు ప్రజలు పోలీసులపై ప్రశంసలు కురిపిస్తున్నారు.

## డి.ఎస్పి ఆర్ జయసూర్య కలిసిన సి.ఐ.లు!




భీమవరం,తెలంగాణ ముచ్చట్లు : భీమవరం డిఎస్పి జయ సూర్య వన్ టౌన్ సీఐ ఎస్ నాగరాజు , టూ టౌన్ సీఐ కాళీ చరణ్ లు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్ నాగరాజు సోమవారం బాధ్యతలు చేపట్టగా కాళీ చరణ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా వీరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య , నేరాల నియంత్రణలకు చేపట్టవలసిన కార్యాచరణ పై విస్తృతంగా చర్చించారు.

# సినిమా న్యూస్



# శ్రీలీలకు ఇంక కష్టమేనా?



గ్లామర్ ఫీల్డ్ లో పోటీని తట్టుకొని నిలదొక్కుకోవడం మామూలు విషయం కాదు. వారానికో కొత్త కథానాయిక పరిచయమయ్యే సినీ ఇండస్ట్రీలో హీరోయిన్లుగా రాణించడం అందరికీ సాధ్యం కాదు. అందం అభినయంతో పాటుగా ఎంతో కొంత అదృష్టం కూడా తోడైతేనే అవకాశాలు అందుతాయి. ఇక్కడ సక్సెస్ ఒక్కటే మాట్లాడుతుంది కనుక, మంచి హిట్లు పడితేనే కొన్నాళ్లపాటు స్టార్ గా వెలుగొందుతారు. వరుస ఫ్లాపులు పడితే మాత్రం ఆఫర్స్ కు దూరమవుతారు. అందుకే స్క్రిప్ట్స్ ఎంపిక చేసుకునే విషయంలో ఆచితూచి అడుగులు వేయాల్సిన అవసరముంది. హీరోయిన్ శ్రీలీల ను తీసుకుంటే, 'పెళ్లి సందడి' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ఫస్ట్ మూవీతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. తన గ్లామర్ తో డ్యాన్స్ లతో తెలుగు ఆడియన్స్ ను ఆకట్టుకుంది. ధమాకా హిట్టయిన తర్వాత స్టార్ ప్రొడక్షన్ హౌసెస్ నుంచి క్రేజీ ఆఫర్లు అమ్మడి తలుపుతట్టాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటించే ఛాన్సులు వచ్చాయి. దీంతో గతేడాది సెప్టెంబర్ నుంచి ఈ ఏడాది జనవరి వరకూ నెలకో సినిమా చొప్పున ప్రేక్షకుల ముందుకు వచ్చింది శ్రీలీల. అయితే హిట్లు కంటే ఫ్లాప్స్ ఎక్కువ పడటంతో ఆమె చుట్టూ ఒక్కసారిగా నెగెటివిటీ వచ్చి చేరింది. శ్రీలీల హీరోయిన్ గా నటించిన 'స్కంద', 'ఆదికేశవ', 'ఎక్స్ట్రా ఆర్డినరీమ్యాన్' లాంటి సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఘోర పరాజయాలు చవిచూశాయి. 'భగవంత్ కేసరి' క్రెడిట్ బాలయ్య ఖాతాలోకి వెళ్ళిపోయింది. మహేష్ బాబుతో చేసిన 'గుంటూరు కారం' మూవీ సైతం ఈ బ్యూటీకి ఏమాత్రం హెల్ప్ అవ్వలేదు. దీంతో యంగ్ బ్యూటీకి టాలీవుడ్ లో ఇక కష్టమే అనే కామెంట్లు వినిపించాయి. డ్యాన్స్, యాక్టింగ్ స్కిల్స్ ఉన్నప్పటికీ.. రెగ్యులర్ హీరోయిన్ పాత్రలే చేస్తుండటం, కొత్త తరహా రోల్స్ లో కనిపించకపోవడంతో ఎక్కువ కాలం ఇండస్ట్రీలో మనుగడ సాధించగలదా? అని నెటిజన్లు సోషల్ మీడియాలో సందేహాలు వ్యక్తం చేశారు. శ్రీలీల అటు కీర్తి సురేష్, సాయి పల్లవి లాంటి హీరోయిన్ల మాదిరిగా ఇంపాక్ట్ క్రియేట్ చేయడం లేదని.. ఇటు బాలీవుడ్ హీరోయిన్స్ వలే గ్లామరస్ క్యారక్టర్స్ లో అంత పర్ఫెక్ట్ సూట్ అవ్వడం లేదనే ఫీలింగ్ లో తెలుగు ఆడియన్స్ ఉన్నారనే మాట కూడా ఫిలిం సర్కిల్స్ లో వినిపించింది. అయితే ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని శ్రీలీల ఇప్పుడు స్క్రిప్ట్స్ విషయంలో తగినంత జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అర్థమవుతోంది. ఏది పడితే అది సైన్ చేయకుండా.. చాలా సెలెక్టివ్‌గా సినిమాలు ఎంపిక చేసుకుంటున్నట్లుగా తెలుస్తోంది. ఈ క్రమంలో కొన్ని బాలీవుడ్ ఆఫర్స్ కూడా రిజెక్ట్ చేసినట్లుగా టాక్.'గుంటూరు కారం' తర్వాత గ్యాప్ తీసుకున్న శ్రీలీల.. ప్రస్తుతం నితిన్ కు జోడీగా 'రాబిన్ హుడ్' సినిమా చేస్తోంది. అలానే రవితేజ, భాను భోగవరపు కాంబోలో తెరకెక్కనున్న '%=% 75' మూవీలోనూ హీరోయిన్ గా చేస్తోంది. ఎప్పుడు వస్తుందో తెలియదు కానీ, పవన్ కళ్యాణ్ 'ఉస్తాద్ భగత్ సింగ్' ప్రాజెక్ట్ కూడా శ్రీలీల చేతిలోనే ఉంది. జాన్వీ కపూర్ లాంటి బాలీవుడ్ హీరోయిన్లు, భాగ్యశ్రీ బోర్సే లాంటి కొత్త అందాలు క్రేజీ ఆఫర్స్ అందుకుంటున్న సమయంలో.. సౌత్ లో శ్రీలీల కెరీర్ ఎలా సాగుతుందో వేచి చూడాలి.

# కపూర్ బ్యూటీ కాక పుట్టించిందిలా!



ఫేమస్ అవ్వడానికి సినిమాలతో పనేముంది. చేతిలో ఫోన్ అందులో ఇన్ స్టా గ్రామ్ ఉంటే చాలు. ఫేమస్ అవ్వడానికి అంతకు మించిన ఆయుధం ఏముంటుందని? నవతరం మోడల్స్ అంతా నిరూపిస్తున్నారు. సినిమాల్లో నటించకుండానే అంతకు మించిన పాపులారిటీని దక్కించుకుంటున్నారు. ఇన్ స్టా వంటి మాధ్యమాల ద్వారానే లక్షలు సంపాదిస్తున్నావారెంతో మంది. స్టార్ హీరోయిన్లు సైతం సినిమా ఛాన్సులు లేకపోతే పాలోయింగ్ నే ఎన్ క్యాష్ చేసుకుంటున్నారు. తమ సోషల్మీడియా ఖాతాల్లో బ్రాండ్స్ ని ప్రమోట్ చేస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. భామా మణులకు ఇది అదనపు ఆదాయం గా కనిపిస్తుంది. బాలీవుడ్ హాట్ బ్యూటీ, ఫ్యాషనిస్ట్ ఆకాంశ రంజన్ కపూర్ చేసింది కొన్ని సినిమాలే అయినా సోషల్ మీడియలో తిరుగులేని బ్యూటీగా వెలిగిపోతుంది. ఎప్పటికప్పుడు హీటెక్కించే ఫోటోలతో కుర్రకారులో గుబులు పుట్టిస్తుంది. వైవిధ్యమైన భంగిమలతో స్టైల్ కా బాప్ అనిపిస్తుంది. తాజాగా అమ్మడు మరోసారి చెలరేగిందిలా. ఇదిగో ఇక్కడిలా బ్లూ కలర్ ఫ్లోలర్ దుస్తుల్లో కపూర్ బ్యూటీ అందాల ఆరబోస్తూ అగ్గి రాజేసింది. తన లో బ్యూటీని అంతటి ఆవిష్కరిస్తూ వివిధ భంగిమల్లో కెమెరాకి ఫోజులిచ్చింది. పాలునరుగల సౌందర్యాన్ని ఎంతో అందంగా తీర్చి దిద్దింది. నెక్ పై అందమైన హారం ధరించింది. చెవులకు మ్యాచింగ్ పెద్ద పెద్ద బుట్టలు ధరించింది. చేతికి ఎంపిక చేసుకున్న బ్యాండ్...కాళ్లకు ధరించిన హీల్స్ ప్రతీది ఆకాంశ లో బ్యూటీని హైలైట్ చేసాయి. ప్రస్తుతం ఈ ఫోటో నెట్టింట వైరల్ గా మారింది. అమ్మడి అభిమానులు హాట్ కామెంట్లతో చెలరేగు తున్నారు. ఓసారి అమ్మడి పాస్ట్ లైఫ్ లోకి వెళ్తే.. 2021 లో నెట్ ఫ్లిక్స్ వెబ్ సిరీస్ తో అడుగు పెట్టింది. అక్కడా మంచి మార్కులు పడ్డాయి. అక్కడ నుంచే సినిమాలకు ప్రమోట్ అయింది.

# ఆ విషయంలో మా అమ్మ తర్వాత ప్రభాస్ బెస్ట్..



ప్రభాస్.. ఈ పేరుకి టాలీవుడ్ లో ఉన్న క్రేజ్ ఎలాంటిదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రభాస్ అంటే అభిమానులకే కాదు తోటి నటీనటునులకు కూడా ఎంతో అభిమానం. ఎందుకంటే ప్రభాస్ ప్రతి ఒక్కరిని పలకరించే విధానం.. వాళ్లను ఆదరించే విధానం చాలా డిఫరెంట్ గా ఉంటాయి. ఇక ప్రభాస్ తో సినిమా చేసిన ప్రతి ఒక్కరూ ప్రభాస్ ని ఒక విషయంలో తెగ పొగుడుతూ ఉంటారు. తాజాగా ప్రభాస్ రాజా సాబ్ మూవీలో నటిస్తున్న మాళవిక మోహనన్ అతని ఏకంగా ఆమె తల్లి తోటి పోల్చింది. ప్రభాస్ తో కలిసి పనిచేసే ఎవ్వరైనా సరే ఇంటర్వ్యూలో ప్రభాస్ గురించి మాట్లాడాలి అంటే ఆయన పెట్టే భోజనం గురించి ప్రస్తావిస్తారు. గతంలో ప్రభాస్ తో సలార్ చిత్రంలో నటించిన పృథ్వీరాజ్ కూడా ఇదే విషయాన్ని చాలా సార్లు ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. మూవీ షూటింగ్ జరుగుతున్న సమయంలో ఒకసారి పృథ్వీరాజ్ని కలవడానికి అతని భార్య ,కూతురు వచ్చారు. పాపకు ఏమి ఫుడ్ ఇష్టమో తెలుసుకున్న ప్రభాస్ పాప కోసం స్పెషల్ గా ఇంటిదగ్గర నుంచి వంటలు చేయించి పంపించారు. ఇక ప్రభాస్ పంపించిన భోజనం కోసం పృథ్వీరాజ్ సెపరేట్గా ఒక రూమే తీసుకోవాల్సి వచ్చిందట. ప్రభాస్ పెట్టే భోజనం లెవల్ ఎలా ఉంటుందో తెలియడానికి ఈ ఒక్క ఎగ్జాంపుల్ చాలు. తాజాగా ఈ లిస్టులో మరో హీరోయిన్ కూడా యాడ్ అయింది. ప్రభాస్ తో కలిసి రాజా సాబ్ మూవీలో నటిస్తున్న తమిళ్ బ్యూటీ మాళవిక మోహనన్ విక్రమ్ తంగలాన్ మూవీ ప్రమోషన్స్ లో భాగంగా హైదరాబాదులో మీడియాతో మాట్లాడారు. ఈ క్రమంలో ప్రభాస్ తో ఆమె నటిస్తున్న మూవీ గురించి మాట్లాడుతూ మాళవిక ప్రభాస్ ఫుడ్ గురించి కూడా మాట్లాడింది. ప్రభాస్ తన కోసం హైదరాబాద్ లో బెస్ట్ ఫుడ్ పంపారు..మా అమ్మ ఫుడ్ తర్వాత నేను ఇప్పటివరకు తిన్న ఫుడ్ లో బెస్ట్ ఫుడ్ కూడా అదే. ప్రభాస్ సార్ వల్ల నేను ఇక్కడ షూటింగ్ లో ఉన్నా మా అమ్మ ఫుడ్ మిస్ అయింది అన్న ఫీలింగ్ నాకు రాలేదు.. అంటూ ఈ బ్యూటీ ప్రభాస్ ను తెగ పొగిడేసింది. ఇక రాజా సబ్ మూవీ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ లాంటి స్టార్ హీరోతో సినిమా చేయడం తనకు ఎంతో హ్యాపీగా ఉంది అని పేర్కొంది. ఇక ఈ మూవీలో ప్రతి క్యారెక్టర్ ఎంతో అద్భుతంగా ఉంది అని వర్ణించిన మాళవిక రాజా సాబ్ మూవీలో ప్రభాస్ లో మరొక యాంగిల్ ని చూస్తారని పేర్కొంది. అంతేకాదు విక్రమ్ తంగలాన్ మూవీలో తాను చేస్తున్న పాత్రకి రాజాసాబ్ పాత్ర పూర్తి భిన్నంగా ఉంటుంది అని తెలిపింది.

# ప్రేమలు పిల్ల మరో జాక్ పాట్



మలయాళంలో ప్రేమలు సినిమాలో హీరోయిన్ గా నటించిన మమిత బైజుని అంత ఈజీగా ఎవరు మరిచిపోరు. ప్రేమలు చిత్రంలో మమిత పెర్ఫార్మెన్స్, స్మైల్ కి కుర్రాళ్ళు క్లీన్ బౌల్డ్ అయిపోయారు. ఈ సినిమా తెలుగు, తమిళ్ భాషలలో కూడా డబ్బింగ్ అయ్యి రిలీజ్ అయ్యింది. తెలుగులో కూడా ప్రేమలు సినిమాకి సూపర్ హిట్ టాక్ వచ్చింది. దీని తర్వాత మమితకి టాలీవుడ్ లో అవకాశాలు వస్తాయని అందరూ భావించారు. అయితే అంతకంటే ముందుగా కోలీవుడ్ లో మమిత బైజు అడుగుపెట్టింది. జీవీ ప్రకాష్ కుమార్ కి జోడీగా రెబల్ సినిమాలో మమిత నటించింది. ఆ సినిమా ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com